విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా
ఆదివారం 16 ఫిబ్రవరి, 2025 4 పేజీలు

సెయింట్ జోసెఫ్ స్కూల్ కరస్పాండెంట్‌ను అభినందించిన ముఖ్యమంత్రి

విశాలాంధ్ర-ఉలవపాడు: స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కందుకూరు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మండల కేంద్రమైన ఉలవపాడులో ఉన్న సెయింట్ జోసెఫ్ పాఠశాల కరస్పాండెంట్ వర్గీస్‌ను అభినందించి శాలవాత సత్కరించి మెమోంటోఅందజేశారు పాఠశాల విద్యార్థులతో స్వచ్ఛత వైపు అవగాహన కలిగిస్తూ పరిశుభ్రతపై మెలకువలు నేర్పించి విద్యతో పాటు స్వచ్ఛత పట్ల అవగాహన కల్పిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. తన కష్టాన్ని గుర్తించినందుకు పాఠశాల కరస్పాండెంట్ వర్గీస్ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

'స్వచ్ఛ్ ఆంధ్ర-స్వచ్ఛ దివస్'లో ముఖ్యమంత్రి

- ఎంఆర్‌ఎఫ్ సెంటర్‌ను బటన్ నొక్కి ప్రారంభించిన నారా చంద్రబాబునాయుడు
- ఇంకుడుగుంతను పరిశీలించిన సీఎం
- ఏమ్మా! చెత్తను సరిగా వేరు చేస్తున్నారా..?
- అందరూ ఇంకుడుగుంతలు కట్టుకోండి
- దూబగుంటలో మహిళలతో చంద్రన్న మాటామంతి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం/కందుకూరు రూరల్: స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం కందుకూరుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మున్సిపాలిటీ పరిధిలోని దూబగుంటలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కండి మినరల్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సహకారంతో దూబగుంట వద్ద 45 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన మెటీరియల్ రీసైక్లింగ్ ఫెసిలిటీ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. యంత్ర పనితీరును నిశితంగా పరిశీలించి సిబ్బంది నుండి వివరాలు సేకరించారు. ఈ సెంటర్ ద్వారా రోజుకు 25 టన్నుల వ్యర్థాలను వేరుచేసి పునర్వినియోగం చేసే అవకాశం ఉన్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. అనంతరం దూబగుంట గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశీలించారు. భీమని హరికృష్ణ ఇంటిలో ఇంకుడుగుంతను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. గొర్రెపాటి సుశీల ఇంటి వద్ద ఆగి తడి చెత్త, పొడి చెత్త వేరుగా సేకరిస్తున్నారా అని అడిగారు. బెల్లంకొండ వెంకటేశ్వర్లును పరామర్శించారు. పెన్షన్ అందుతుందా పెద్దాయనా అంటూ ప్రేమగా పలకరించగా, పింఛన్ వస్తుందని వెంకటేశ్వర్లు బదులిచ్చారు. అక్కడున్న గ్రామస్తులతోనూ ముఖ్యమంత్రి ఆప్యాయంగా మాట్లాడారు. ఈ క్రమంలో బెల్లంకొండ అనసూయమ్మ సేంద్రీయ పద్ధతిలో సాగుచేసిన అరటిపండ్ల గెలను ముఖ్యమంత్రికి బహూకరించగా, ఆయన సంతోషంగా స్వీకరించారు. తరువాత దూబగుంట కుంట వద్ద ప్లాంటేషన్ ను పరిశీలించి గ్రామ మహిళలు ఆత్తింటి గోవర్ధిని, సుమలత, రమాదేవి, వీణ, భారతిలతో ముఖ్యమంత్రి ముచ్చటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బాలికలు ముఖ్యమంత్రితో సెల్ఫీలు దిగడానికి పోటీపడగా, ఆయన వారందరితో ఓపికగా ఫోటోలు దిగారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, దగుమాటి కృష్ణారెడ్డి, విజయ్ కుమార్, కాకర్ల సురేష్, ఎంఎం కొండయ్య, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, సిడియంఎ సంపత్ కుమార్, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, కందుకూరు సబ్ కలెక్టర్ పూజ మరియు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

చెత్త నుండి సంపద తయారీపై అవగాహన

స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు

విశాలాంధ్ర-కావలి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సూచనల మేరకు 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగముగా శనివారం స్వచ్ఛాంధ్ర దినోత్సవములో భాగముగా "సోర్స్ - రీసోర్స్" నేపథ్యముగా కావలి పట్టణంలో అన్ని వార్డుల యందు స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమమును కావలి మున్సిపాలిటీ కమిషనర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి కావలి నియోజక వర్గ శాసనసభ్యులు దుగుమాటి వెంకట కృష్ణారెడ్డి 10వ వార్డు, హరిజన పాలెం రోడ్డు నందు జరిగినటువంటి స్వచ్ఛాంధ్ర దినోత్సవము నందు పాల్గొన్నారు. పట్టణ ప్రజలకు చెత్త నుండి సంపద సృష్టించు విధముగా అవగాహన కల్పించి మరియు ఇండ్లలోని చెత్తను ఎక్కడ అంటే అక్కడ పారవేయకుండా రోజూ వచ్చు పారిశుద్ధ్య సిబ్బందికి తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర చెత్తను వేరువేరుగా ప్రజలకు ఇచ్చినటువంటి 3 రకముల రంగులు కలిగినటువంటి బిన్స్ నందు ఉంచి ఇవ్వలసినదిగా ఈ విధముగా కావలి పట్టణాభివృద్ధికి మరియు ప్రభుత్వ అభివృద్ధికి, పట్టణాన్ని చెత్త లేనటువంటి సుందర పట్టణముగా తీర్చిదిద్దుటకు తమవంతు కృషి చేయవలసినదిగా తెలిపియున్నారు. ఈ యొక్క కార్యక్రమమునకు కావలి పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు మరియు పుర ప్రజలు పాల్గొనుట జరిగినది.

24 గంటలలో తాగునీటి సమస్యలు పరిష్కరించండి

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: రానున్న వేసవి సందర్భంగా తలెత్తే తాగునీటి సమస్యలు అధిగమించేలా అప్రమత్తంగా వుండాలని గ్రామీణ నీటి సరఫరా సంస్థ అధికారులను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశించారు. నెల్లూరు విపిఆర్ నివాసంలో కోవూరు నియోజకవర్గ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ హ్యాండ్ బోర్లు, బోర్ వెల్స్ సమస్యలు ఎక్కడైనా వుంటే పంచాయతి సర్పంచులతో మాట్లాడి త్వరతగతిన పరిష్కారం అయ్యేలా చూడాలని కోరారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులకు సంబంధించిన మోటార్ల రిపేర్లు ఏవైనా వుంటే త్వరగా చేయించడంతో పాటు ప్రత్యామ్నాయంగా అదనపు మోటారును కూడా అందుబాటులో వుంచుకోవాలని సూచించారు. వేసవిలో ప్రభుత్వం నుంచి వచ్చే కంటింజెన్సీ గ్రాంట్స్‌ను స్థానిక అవసరాలను పరిగణలోనికి తీసుకొనిత ప్రణాళిక బద్ధంగా వినియోగించాలన్నరు. ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్స్ క్లీనింగ్ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఫిర్యాదులువస్తున్న నేపథ్యంలో స్థానిక సర్పంచులు, పంచాయతి కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాలలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకర్స్ ఎప్పటికప్పుడు క్లీనింగ్ చేయాలని ఆదేశించారు. తాత్కాలిక ప్రాతిపదికన ట్యాంకర్స్ ద్వారా తాగునీటి సరఫరా చేస్తున్న కొన్ని గ్రామాలకు పైప్ లైన్స్ ద్వారా నీరు సరఫరా చేసే శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో వేసవికాలంలో ఎక్కడ తాగునీటి సమస్య తలెత్తినా 24 గంటలలో పరిష్కారం అయ్యేలా అప్రమత్తంగా వుండాలన్నారు. ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయతి కార్యదర్శులు, సర్పంచులతో వాట్సఫ్ గ్రూప్ క్రియేట్ చేసుకొని ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ ప్రజలకు అందుబాటులో వుండాలని కోరారు. సురక్షిత తాగునీటి సరఫరాలో సమస్యలేవైనా వుంటే తన దృష్టికి తేవాలని జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సమీక్షా సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా సంస్థ డిఇ శ్రీనివాసులు రెడ్డితో పాటు నియోజకవర్గ పరిధిలోని 5 మండలాల ఎఇలు, పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, ఇందుకూరుపేట, బుచ్చి, కోవూరు మండలాల టిడిపి అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, బత్తుల హరికృష్ణ, ఇంతా మల్లారెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి: సిపిఐ నగర సమితి

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: సిపిఐ నెల్లూరు నగర సమితి, ఆంధ్ర ప్రదేశ్ మహిళా సంఘం ఆధ్వర్యంలో నెల్లూరులో గాంధీనగర్ సచివాలయంలో అర్హులైన వారికీ ఇళ్లస్థలాలు ఇవ్వాలని శనివారం అర్జీలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు విరామరాజు ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పి.జిలాని ఖాన్‌లు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు 2 సెంట్లు నగరంలో ఇచ్చి, ఇంటి నిర్మాణం కొరకు 5 లక్షలు రూపాయలు ఇవ్వాలని, గాంధీ నగర్ సచివాలయంలో టిడిపి కార్యకర్తలు తప్ప. ఉద్యోగులు లేరని, నరేష్ అనే ఉద్యోగి తన విధులు మరచి, టిడిపి పార్టీ కోవర్టులాగా వ్యవహరిస్తున్నాడని, సచివాలయనికి వచ్చిన వారికీ, పార్టీ పేరుతో చిన్నచూపు చూస్తూ, అవహేళంగా టిడిపి తొత్తుగా వ్యవహరించడం సిగ్గుచేటుఅన్నారు. కనీసం సచివాలయం అనే బోర్డు కూడా అక్కడ లేదనివారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు, సోఫియా, సాయి లత, ఎస్‌కె సోఫియాలతో పలువురు మహిళలు పాల్గొన్నారు.

బోగోలులో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్

విశాలాంధ్ర-బిట్రగుంట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మండలపరిషత్ కార్యాలయం ఆవరణలోని పరిసరాలను కార్యాలయ సిబ్బంది శుభ్రం చేశారు. ప్రతినెల ఒక శనివారం కార్యాలయం పరిసరాలను శుభ్రం చేయడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో ఆయనతోపాటు కార్యాలయ సిబ్బంది, గృహనిర్మాణశాఖ సిబ్బంది ఉన్నారు.

ఏం చేస్తావ్? పై అధికారులకు ఫిర్యాదు చేసుకో: వెల్ఫేర్ అసిస్టెంట్

విశాలాంధ్ర-ఉదయగిరి: ఏం చేస్తావ్? పై అధికారులకు ఫిర్యాదు చేసుకో అని మండల పరిధిలోని కొండాయ పాలెం సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ సుధాకర్ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. శనివారం గ్రామపంచాయతీ సర్పంచ్ సత్తెనపల్లి వరలక్ష్మి భర్త శ్రీరాములు ఓ సమస్యపై సచివాలయంలోని వెల్ఫేర్ అసిస్టెంట్ ను అడగగా పై విధంగా సమాధానం ఇచ్చారని ఆయన వాపోయారు తాము దళితులమని భావనతో కొంతమంది అధికారులు చులకనగా చూస్తున్నారని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలని కోరారుఈ విషయంపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఏ అప్పాజీకి వినతి పత్రం అందజేశానని తెలిపారు.

ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణంలో వ్యర్థాల తొలిగింపు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులోని ఏపిఎస్ ఆర్టీసి డిపో మేనేజర్ వై.సునీల్ కుమార్ అధ్వార్యాన ప్రతి నెలా 3వ శనివారం జరుగు స్వచ్ఛ్ ఆంధ్రా స్వచ్ఛ్ దివాస్ లో భాగంగా శనివారం ఆర్టీసీ బస్టాండ్ ఖాళీ ప్రదేశంలోని పిచ్చి మొక్కలు, వ్యర్థాలు 30 మంది ఉద్యోగులతో కలిసి తొలగించడం జరిగింది.

అంగన్వాడీ కార్యకర్తలకు ముగిసిన శిక్షణ

విశాలాంధ్ర-జలదంకి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణబీ – పడాయి బి పథకంపై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమం శని వారంతో ముగిసింది. జలదంకి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 150 అంశాలపై కార్యకర్తలకు శిక్షణను ఇచ్చారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ పద్మజా కుమారి, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రహ్మదేవంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర-ముత్తుకూరు: మండలంలోని బ్రహ్మదేవం పంచాయతీలోని గిరిజన కాలనీలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని స్థానిక టిడిపి నాయకులు అలిముత్తు ఆధ్వర్యం లో జరిగింది. స్థానిక బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ పై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను ఏ విధంగా శుభ్రంగా ఉంచుకోవాలి, పరిసరాలు శుభ్రంగా ఉండడం వల్ల రోగాలు రాకుండా ఉండే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరు శుభ్రంగా చేతులు కడుక్కోవాలి అని అనంతరమే భుజించాల్సి ఉంటుందని, అలాగే ఇంటి చుట్టుపక్కల మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందని, చెత్తాచెదారం దూరంగా వేయాలని అప్పుడే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం దిగ్విజయంగా జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి హేమంత్, పంచాయతీ కార్యదర్శి లెనిన్, జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మనుబోలులో 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్'

విశాలాంధ్ర-మనుబోలు: స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ వజ్రమ్మ, ఎండిఓ జలజాక్షి పాల్గొని మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ నివసిస్తున్న ప్రదేశాలలో గాని వారు పనిచేస్తున్న కార్యాలయంలో గాని పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ భూగోళంలో పర్యావరణ ప్రేమికులు సంఖ్య పెరగాలని కోరారు. గ్లోబల్ వార్మింగ్ తగ్గించడానికి చూసుకోవాలి. అలానే వాహనాల వాడకాన్ని తగ్గించడం కూడా ఎంతో అవసరం అన్నారు. ప్రకృతి ప్రతి జీవికి జీవనాధారం అని తెలిపారు. మండలంలోని కాగితాపూరు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం చెత్త సంపద కేంద్రాన్ని కాగితాలపూరు సర్పంచ్ చెముడుగుంట ఏడుకొండలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఓ ముజీమునిషా, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఈ శనివారం ఆదాయం రూ.8,26,776

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారి పాలెం మండలంలోని అయ్యవారి పల్లి పంచాయతీలో కొలువుదీరి ఉన్న మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవస్థానంను దర్శించుకొనుటకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకొన్నారు. ఈ శనివారం భక్తులద్వారా వివిధ రూపాలలో దేవస్థానం నకు వచ్చిన ఆదాయం 8,26,776 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమిషనర్, ఆలయకార్యనిర్వాహనాదికారి. కె.వి.సాగర్ బాబు తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ.5,800లు,కుంకుమార్చన ద్వారా రూ.18,680లు, తలనీలాలద్వారా రూ.25,900లు, వాహన పూజలద్వారా రూ.2,940లు, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.2,13,300లు, స్థల పురాణం ద్వారా రూ.520 లు,రూముఅద్దెలు ద్వారా రూ.26,490లు, కవర్లు ద్వారా రూ.6,300, లడ్డూ ప్రసాదం ద్వారా రూ1,92,490లు, అన్న ప్రసాదము ద్వారా 3,25,356 రూపాయలు, వివాహముల ద్వారా 9000 రూపాయలు మొత్తం 8,26,776 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమిషనర్, ఆలయ కార్యనిర్వాహాధికారి కె.వి.సాగర్ బాబు తెలిపారు.

వైభవంగా పెనుశిల లక్ష్మీనరసింహ స్వామివార్ల కళ్యాణ్ వైభోగం సహస్ర దీపాలంకరణసేవ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్ర మైన పెంచలకోన క్షేత్రం నందు శనివారం సందర్భంగా ఉదయం గం.4 శ్రీ స్వామి వారికి అభిషేకం, గం.10.30.కి శ్రీవార్లకు కళ్యాణో త్సవం, సాయంత్రం గం.5.30. లకు చెంచు లక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామి వారి కి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు, వేదపండితుల మంత్రోచ్చరణ లతో మంగళ వాయి ద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్రదీపాలంకరణ సేవ (ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించడమైనది. భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా, అన్నదానం మొదలగు కార్యక్రమాలు ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి ప్రత్యక్ష పర్య వేక్షనలో నిర్వహించడం జరిగింది.

ముగిసిన పోషణ్ బి- పడాయి బి శిక్షణాకార్యక్రమం

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం విశ్వనాథరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా శిశుసంక్షేమ శాఖ కావలి ప్రాజెక్టు అధికారి కే.సౌజన్య ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజుల పాటు నిర్వహించిన పోషణ్ బి పడాయి బి శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయడంలో భాగంగా మూడు నెలల నుండి ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు పోషకాహారం, చదువుపై శ్రద్ధ, తల్లులకు ఆరోగ్య సూచనలు తదితర అంశాలపై ఈనెల 13 నుండి 15 వరకు శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. పైకార్యక్రమంలో అంగనవాడి పర్యవే క్షణ అధికారులు కే.కోటేశ్వరి, బి.సుభాషిని, డి.సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

కావలిలో అగ్రిగోల్డ్ ఏజెంట్ మృతి!

విశాలాంధ్ర-కావలి: స్థానిక వై నంద ప్రెస్ వీధిలో నివాసం ఉంటున్న అగ్రిగోల్డ్ ఏజెంట్ జివిస్ మూర్తి (75) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన గతంలో అగ్రిగోల్డ్ లో సీనియర్ ఏజెంట్ గా పనిచేశారు. ఆయన ఖాతాదారుల నుంచి డబ్బులు కట్టించడమే కాకుండా తన సొంత సొమ్ము కూడా కొంత అగ్రిగోల్డ్ లో కట్టడము జరిగింది. దాంతో పదిమందికి బ్రతుకు తెరువు చూపించిన వాళ్ళం అవుతానని ఉద్దేశంతో కొంతమంది ఏజెంట్లలో కూడా అగ్రిగోల్డ్‌లో భాగస్వామ్యం చేయడం జరిగింది. అగ్రిగోల్డ్ సమస్య పది సంవత్సరాలు పోతే 11వ సంవత్సరంలోకి వచ్చిన తర్వాత కూడా సమస్య పరిష్కారం కాకపోవటం పట్ల ఖాతాదారులు ఒత్తిడి ఒక పక్కన, తాను కట్టిన సొమ్ము రాక మరో పక్కన ఉపాధి కోసం పది మందిని చేర్పిస్తే వాళ్ళు కూడా ఈరోజు ఆర్థికంగా పడుతున్నటువంటి ఇబ్బందులు ఒక పక్కన వీటి అన్నిటితో మానసికంగా ఆందోళన చెంది అనారోగ్యం పాలై మృతి చెందటం జరిగింది. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున జీవి ప్రసాద్ వి.తిరుపతిరావు శంకరయ్య రాధాకృష్ణ శివయ్య రంగయ్య మస్తాన్ నివాళులర్పించడం జరిగింది. అసోసియేషన్‌గా ప్రభుత్వాన్ని మరొక చావు అనేది మనం చూడకముందే సమస్యను పరిష్కారం చేయమని మూర్తి కుటుంబానికి కూడా గతంలో ఏ విధంగా చేస్తే కొంత మందిని ఆదుకున్న ప్రభుత్వం ఆ విధంగా ప్రభుత్వం ద్వారా ఆర్థిక చేయూత (ఎక్స్‌గ్రేషియా) ఇచ్చి ఆదుకోవాలని అసోసియేషన్ నాయకులు కోరడం జరిగింది.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి: మన్నేటి

విశాలాంధ్ర-ఉదయగిరి: మండల పరిధిలోని వెంకట్రావుపల్లి ప్రాథమికో న్నత పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన ఫౌండేషన్ వ్యవస్థాపకులు మన్నేటి వెంకటరెడ్డి శనివారం పాల్గొని మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో అంటు రోగాలు దరిచేరవని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం సంతోషదాయకం అన్నారు ప్రతి నెల మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించడం ఇంటితోపాటు పాఠశాల ఆవరణం శుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్తెనపల్లి వరలక్ష్మి శ్రీరాములు పంచాయితీ కార్యదర్శి నాగూర్ బి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ విశ్వనాథ స్వామికి ఘనంగా పూజలు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపన వెలసి ఉన్న శ్రీ విశ్వనాథ స్వామి వారి దేవస్థానం వద్ద మహాశివరాత్రికి ఈనెల 26వ తారీకు నిర్వహిస్తున్న పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం సందర్భంగా శనివారం గణపతి పూజ స్వస్తి పుణ్యావాచనం మంగళ గౌరీ పూజను నిర్వహించడం జరిగింది. విశ్వనాథ స్వామికి రుద్రాభిషేకం వెంకయ్య స్వామికి పంచామృత అభిషేకం నిర్వహించబడ్డాయి. వందలాది భక్తులు స్వామి అమ్మవార్ల పసుపు దంచే కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగినదని అర్చకులు శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముంగర విజయభాస్కర్ రెడ్డి, నాగరాజు, వెంకయ్య, మహిళలు పాల్గొన్నారు.

మన్నేటి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ఉదయగిరి: పట్టణానికి చెందిన వెంకటమ్మని నిరుపేద మహిళకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి శనివారం ఆర్థిక సాయం అందజేశారు. కర్మంత్ర కార్యక్రమానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారని వెంకటమ్మ తెలిపారు. ఈ సందర్భంగా మన్నేటికీ ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు మట్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్న గోపవరంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర-కలువాయి: స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం లో భాగంగా కలువాయి మండలం చిన్న గోపురం గ్రామపంచాయతీ నందు సామాజిక మరుగుదొడ్డిని గ్రామ సర్పంచ్ జి ఓబులమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా చెత్త నుండి సంపద కేంద్రాన్ని సందర్శించి గ్రామంలోని ప్రజలకి తడి చెత్త పొడి చెత్త ఎలా వేరు చేసి క్లాస్ మిత్రులకి ఇవ్వాలన్న విషయమై యూఓపిఆర్ అండ్ ఆర్డి జీవీ రమేష్ బాబు వివరించారు. పరిసరాలను ఎలా శుభ్రంగా ఉంచుకోవాలని మండల రిసోర్స్ కోఆర్డినేటర్ పార్లపల్లి సునీల్ వివరించారు. గ్రామం మొత్తం ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రామంలోని ప్రజలకి అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోని ప్రజల చేత పంచాయతీ కార్యదర్శి శివ నాగేంద్ర ప్రతిజ్ఞ చేయించి గ్రామంలోని పారిశుద్ధ కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జి ఓబులమ్మ, ఈవోపిఆర్ అండ్ ఆర్డి జీవి రమేష్ బాబు, మండల రిసోర్స్ కోఆర్డినేటర్ పార్లపల్లి సునీల్, పంచాయతీ కార్యదర్శి శివ నాగేంద్ర, ఇంజనీరింగ్ సహాయకులు ప్రదీపాల్, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ నాయకులు రమణారెడ్డి, సుధాకర్ రెడ్డి, కొండారెడ్డి, పెంచల్ రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (దళిత వాడ)ను మండల విద్యాధికారి 2 తోట శ్రీనివాసులు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన పఠన నైపుణ్యాలను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలు వారి తరగతి స్థాయి కంటే మిన్నగా ఉన్నవని ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పరిశీలించారు అతిథి భోజనంలో భాగంగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హుసేని(కలీం) విద్యార్థులకు అరటి పండ్లు స్వీట్స్ బిస్కెట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయనను ఎంఈఓ అభినందించారు తిథి భోజన్ అందించడం ఒక అదృష్టంగా అందరూ భావించి విద్యార్థులకు తిథి భోజన్ ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ షబ్బీర్ ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి టీచర్లకు చివరి రోజు శిక్షణ

విశాలాంధ్ర-మనుబోలు: స్థానిక మండలంలోని మనుబోలు జిల్లా పరిషత్ బాలురహై స్కూల్ లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడి కార్యకర్తలకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో పోషన్ బీ-పడాయి బీ కార్యక్రమంపై చివరి రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం వెంకటాచలం ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి పర్యవేక్షణలో సూపర్వైజర్లు రమణమ్మ, పద్మ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థూల, మరియు సూక్ష్మ కండరాల, రుగ్మతలు, రక్తహీనత, దత్తత విషయాలు మీద అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అంగనవాడి టీచర్లకు వికలాంగుల హక్కుల చట్టం 2016 వైకల్యాలు రకాల గురించి శిక్షణ ఇస్తూ వారిలోని నైపుణ్యాన్ని ఎలా మెరుగుపరచాలని టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ విజయలక్ష్మి, దివ్యాంగుల ఫిజియోథెరపీ టీచర్ శ్యామల, సూపర్వైజర్లు రమణమ్మ, పద్మ మండలంలోని అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కాకర్ల

విశాలాంధ్ర-జలదంకి: స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా, బ్రాహ్మణ క్రాక గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ భవనాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రారంభించారు. శనివారం జలదంకి మండలం బ్రాహ్మణ కాక గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ భారత్ స్వచ్ఛ ఆంధ్రాలో భాగంగా పంచాయతీలలో నెలకొల్పిన చెత్త నుండి సంపద కేంద్రాలను వినియోగం లోనికి తీసుకురావడం జరిగిందన్నారు. జలదంకి మండలంలో నాలుగు చోట్ల ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. గ్రామంలోని తడి పొడి చెత్త లను సంపద కేంద్రాలకు తరలించి ఈ వ్యర్థాల ద్వారా ఎరువును తయారు చేసే, సంపద సృష్టించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలోని మహిళలు ప్రభుత్వం అందిస్తున్న డస్ట్ బిన్నులను వాడి పంచాయతీ సిబ్బందికి సహకరించాలని తెలిపారు. ప్రతి నెల మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. మండలంలోని 17 పంచాయతీలలోని చెత్త నుండి సంపద కేంద్రాలను ఉపయోగం లోనికి తీసుకురావడం జరుగుతుందన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకొని ప్రజలు ఆరోగ్య వంతమైన జీవితం గడపాలని తెలియజేశారు. గ్రౌండ్ వాటర్ ను పెంపొందించుకునేందుకు మండలంలో మూడు గ్రామాలలో 100 ఇంకుడు గుంటలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఇంకుడు గుంటలను ఏర్పాటు చేసుకొని నీటిని సంరక్షించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోచిపాతల వెంకటరమణయ్య, దగు మాటి మాల్యాద్రి రెడ్డి, తిరుపతి రెడ్డి, చల్ల హనుమాన్ రెడ్డి, కొండప నాయుడు, చిట్టా బత్తి మస్తాన్ రెడ్డి, జనసేన నాయకులు నిమ్మలపల్లి రామచైతన్య, ఎంపీటీసీ కుట్టుబోయిన మాధవరావు యాదవ్, సోమవరపాడు మాజీ సర్పంచ్ పివి రమణయ్య, దశ రామయ్య, లింగం గుంట వెంకటేశ్వర్లు కంచర్ల వెంగపనాయుడు మండల యువత అధ్యక్షులు తిరుమలరెడ్డి, కొర్రపాటి రామారావు, సర్పంచ్ ఇళ్ల సుధాకర్ ఎంపీడీవో బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి వనజ, తహసిల్దార్ ప్రమీల, పంచాయతీ శాఖ అధికారులు సిబ్బంది పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

సిద్దవరంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని సిద్దవరం లోని సచివా లయ కార్యాల యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ్ దివాన్ స్వచ్ఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయ దం జరిగిందని పంచాయతీ గ్రామ సర్పంచ్ పెంచలయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు నెలలో 3వ శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ్ దివాన్ కార్యక్రమం జరుగుతుందని అందులో భాగంగా గ్రామంలోని ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం పై అవగాహన, పరిసరాల శుభ్రత పై అవగాహన కల్పించడం జరిగిందని తదనంతరం సచివాలయం సిబ్బంది, పంచాయతీ సిబ్బందితో, ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ ఒక అడుగు ముందుకు స్వచ్ఛత వైపునేను, నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయిస్తానని, నావంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాలకొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని, ఈ రోజు పరిశుభ్రత గురించి నేను వేసిన ఈ ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుం దని నమ్ముతూ ఈరోజు నుండి నా తోటి వారికి కూడ స్వచ్ఛత కొరకు తడి చెత్త పొడి చెత్త వేరు చేయటం పై అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తానని మన ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేటట్లు నా వంతు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చెయడం జరిగిందని సిద్దవరం సర్పంచ్ పెంచలయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో క్లస్టర్ సమావేశం

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉదయగిరి క్లస్టర్ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి 2 తోట శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు క్లస్టర్ సమావేశం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశానికి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తప్పక హాజరు కావాలన్నారు క్లస్టర్ సమావేశాలకు ఎక్కువ మంది ఉపాధ్యాయులు హాజరు కావడంతో వారి యొక్క బోధన నైపుణ్యాలు, బోధనా పద్ధతులు అందరి ఉపాధ్యాయ సమక్షంలో చర్చించుకొనుట సులభంగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధనోపకరణాల తయారీ, బోధన పద్ధతులను ఒకరికొకరు చర్చించుకొనుట వలన క్లస్టర్ సముదాయ సమావేశాలు జ్ఞాన భాండాగారాలుగా తయారవుతాయని తద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తక్కువ సమయంలో ఎక్కువ బోధన చేసే కర్మాగారాలుగా క్లస్టర్ సమావేశాలు తయారు కావాలని తెలియజేశారు. ఈ సమావేశమందు క్లస్టర్ సముదాయ చైర్మన్ వి.బాలకేశవులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన అంగన్వాడీ వర్కర్ల శిక్షణ

విశాలాంధ్ర-ముత్తుకూరు: పోషన్ బి పడాయి బి పై మండలంలోని అంగన్వాడీ వర్కర్లకు ముత్తుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడురోజుల పాటు ఇచ్చిన శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. బాలికల్లో పోషణ ఏ విధంగా ఉండాలి వారి ఎదుగుదల ఏ విధంగా ఉండాలి, అలాగే ప్రతి బాలిక చదువుకోవాలి అందుకుగాను అంగన్వాడీ కేంద్రంలో ఉన్న వసతులు ఏమిటి, వారిలో ఎలాంటి ఆత్మస్థైర్యాన్ని పెంచాలి, ఉన్నత స్థాయికి బాలికలు ఎలా ఎదగాలి అనే పలు అంశాలపై ఉన్న బాలికలకు చెప్పేందుకై అంగన్వాడీ వర్కర్లకు మూడు రోజులపాటు శిక్షణను ఇందుకూరుపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని సూపర్వైజర్లు మంజుల, సుబ్బమ్మ లు ఇవ్వడం జరిగింది. చివరి రోజైన శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు దేవి కృప నుండి మూడు ఏళ్ల పిల్లలు అంగన్వాడి కేంద్రంలో వారికిచ్చే పోషకం పదార్థాలు వంటివి ఏ విధంగా వారికి ఉపయోగపడతాయి వాటిని పిల్లలకు ఏ విధంగా ఇవ్వాలి, గర్భం దాల్చిన వ్యక్తి అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులకు తీసుకుంటున్నారా లేదా అలాగే విధంగా ఉంటాయి వాటిని పిల్లలకు గర్భవతులకు ఏ విధంగా ఇవ్వాలి, అనే అంశాలను వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మనలోని అంగన్వాడి కేంద్రాల్లోని అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

కాగితాలపూరులో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం లోని కాగితాలపూరు లోని సచివాలయ కార్యాలయం లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ్ దివాన్ స్వచ్ఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయడం జరిగిందని పంచాయతీ గ్రామ సర్పంచ్ చెముడుగుంట ఏడుకొండలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శనివారం చెత్త సంపద కేంద్రాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడుతూ నెలలో 3వ శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర-స్వచ్ఛ్ దివాన్ కార్యక్రమం జరుగుతుందని అందులోభాగంగా గ్రామంలోని ప్రజలకు తడి చెత్త, పొడి చెత్తా వేరు చేయడంపై అవగాహన, పరిసరాల శుభ్రత పై అవగాహన కల్పించడం జరిగిందని, సచివాలయం సిబ్బంది, పంచాయతీ సిబ్బందితో కలిసి, ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ ఒక అడుగు ముందుకు స్వచ్ఛత వైపు నేను, నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయిస్తాన ని,నావంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాలకొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని, ఈ రోజు పరిశుభ్రత గురించి నేను వేసిన ఈ ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ, స్వచ్ఛత కొరకు తడి చెత్త పొడి చెత్త వేరు చెయ్యటంపై అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తానని మన ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే టట్లు నా వంతు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చెయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిట్టిబాబు సచివాలయ సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.

మూలస్థానేశ్వర ఆలయంలో జంగిల్ క్లియరెన్స్

విశాలాంధ్ర-ముత్తుకూరు: మహాశివరాత్రిని పురస్కరించుకొని సర్వేపల్లి గ్రామంలోని మూలస్థానేశ్వర స్వామి ఆలయ కోనేరు చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను జెసిబి తో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సహకారంతో చేస్తున్నట్టు జనసేన సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సురేష్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి గ్రామంలో వందల సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన మూలస్థానేశ్వర స్వామి ఎంతో ప్రసిద్ధి అని తెలిపారు. తొమ్మిది రోజులు పాటు అంగరంగ వైభవంగా ఉత్సవాల జరిగే దేవస్థానం చుట్టుపక్కల గ్రామస్తులందరూ కూడా వచ్చి స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకొని, మొక్కులు తీర్చుకు నేటువంటి శక్తివంతమైనటువంటి శివాలయం అని తెలిపారు. 50 ఎకరాలకు పైబడి భూమి ఉందని, శివాలయం అభివృద్ధి లేదన్నారు. తెప్పోత్సవానికి వినియోగించే కోనేరు నీళ్లు కలుషితమైపోయి మురుగు నీరు కోనేరులో కలిసే విధంగా కాలువ ఉండడం చాలా బాధాకరమని, గతంలో ఇదే కోనేరులో నీళ్లు గ్రామస్తులు తాగడానికి బిందెలతో తీసుకు వెళ్లే వాళ్లు. నేడు కోనేరు పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. ఈ విషయం కొత్తగా వచ్చిన ఈవో మద్దెల మోహన్ కి తెలియజేయడం జరిగిందని ఆయన వెంటనే మాతో కలిసి అక్కడికి రావడం కోనేరు పరిశీలించడం వెంటనే పని మొదలు పెట్టమని చెప్పడం నిజంగా చాలా సంతోషంగా ఉందన్నారు. ధర్మ పరిరక్షణలో ఈవోల పాత్ర చాలా ప్రధానమైనది దేవాలయాల ఆస్తులు కాపాడడం తోపాటు దీప ధూప నైవేద్యాలతో పాటు దేవాలయాలని అభివృద్ధి చేయడం అందుకు సంబంధం చినటువంటి పరిసరాలను కాపాడుకోవడం వాళ్ళ బాధ్యత అందులో భాగంగా ఎంతో శ్రద్ధగా ఎంతో భక్తిగా కోనేరును కావచ్చు దేవస్థానాన్ని కావచ్చు నా వంతు మీరు చేస్తానని చెప్పి మాట ఇవ్వడం చాలా ఇలాగే గ్రామస్తులందరం కూడా కలిసి గ్రామ లో ఉన్నటువంటి అనేక దేవాలయాల పరిరక్షణ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసేందుకు అడుగులు ముందుకు వేస్తాం అని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాము. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు పిన్నిశెట్టి మల్లికార్జున్, సందూరి శ్రీహరి, మణి, తెలుగుదేశం పార్టీ నాయకులు మీసాల సురేంద్ర, చిట్టి బోయిన సాయి తదితరులు పాల్గొన్నారు.

గానుగపెంట గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర దివాస్

విశాలాంధ్ర-కొండాపురం: ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అదేశాలు మేరకు స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం గానుగపెంట గ్రామంలో టీడీపీ నాయకుడు కిలారి నరేంద్ర అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో ఏపీవో సచివాలయ అధికారులు పాల్గొని నూతనం గా నిర్మించిన సోక్ పిట్స్ని పరిశిలించారు. అలాగే గ్రామంలో ర్యాలీ నిర్వహించి పోడి ఢడి చేత మిద అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు.

హెల్మెట్ ధరించడంపై అవగాహన



విశాలాంధ్ర-కలువాయి: రహదారులపై భద్రత నియమాలు గురించి, ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని కలువాయి లోని శ్రీ వివేకానంద హై స్కూల్ విద్యార్థులు స్కూల్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్యాంసుందర్ రాజు, ఎంఈఓ శేషగిరిరావు, ఎస్సై సుమన్, పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్రెడ్డి ఇన్చార్జి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ పరిశుభ్రత కార్యక్రమం

విశాలాంధ్ర-కావలి: జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ప్రతి నెలా మూడవ శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ఉదయం 11 గంటలకు కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీవిద్యార్థులు సమావేశమై స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేసి పరిశుభ్రత నినాదాలు చేశారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే అంటు వ్యాధులు రాకుండా, దోమలు ఈగలు వ్యాప్తి చెందకుండా, పర్యావరణం కలుషితం కాకుండా ఉంటుందని హితవు పలికారు. అలాగే స్వయం ఉపాధి కోర్సుల సంచాలకులు డాక్టర్ ఆర్. మాల్యాద్రి ప్రసంగిస్తూ ప్లాస్టిక్ అపరిమిత వినియోగం, ఎన్నో అనర్థాలకు మూలమని తెలియ జేశారు. అలాగే ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ పి.నాగేశ్వరరావు కళాశాల ఆవరణలో అందరికీ ప్రేరణగా శ్రమదానం చేసినందుకు ప్రిన్సిపాల్ దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఆవరణలో ఉన్న ముళ్ళ పొదలను చెత్తాచెదారాలను తొలగించి ఆవరణను పరిశుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో మరో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ అయిన ఆయుబ్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వోదయ డైరెక్టర్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి జవహర్ భారతి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్ రెడ్డి విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

రాష్ట్ర స్థాయి అంతర్ వెటర్నరి పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-రాపూరు: విజయనగరం జిల్లా గరివిడి లోని పశు వైద్య కళాశాలలో ఫిబ్రవరి 10వ తేది నుండి 14వ తేది వరకు జరిగిన 12వ రాష్ట్ర స్థాయి అంతర పాలిటెక్నిక్ కాలేజ్ క్రీడా, సాంస్కృతిక పోటీలలో రాపూరు వెటర్నరి పాలిటెక్నిక్ కాలేజ్ విద్యార్థులు తమ ప్రతిభను కనపరిచారని ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఎం.శ్రీహరి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్స్‌పాల్ తెలియజేస్తూ క్రీడా సాంస్కృతిక పోటీలలో క్రికెట్ బాలుర విభాగంలో విన్నర్స్, కబడ్డీ బాలుర విభాగంలో రన్నర్స్, టేబుల్ టెన్నిస్ విభాగాలు రన్నర్స్, బాలికల క్యారమ్స్‌లో రన్నర్స్, బాలికలు డిస్కస్ త్రో లో ప్రథమ స్థానం, షాట్ పుట్‌లో ద్వితీయ స్థానం ప్రత్యూష సాధించినది. బాలుర డిస్కస్ త్రోలో బి.సుధీర్ 2వ స్థానం సాధించినారు. రన్నింగ్ 200 మీటర్ల విభాగంలో డి.లాస్య ద్వితీయ స్థానం సాధించినారని ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఎం.శ్రీహరి తెలియజేశారు. ఈ పోటీలలో పాల్గొని, పతకాలు సాధించిన విద్యార్థులను అందుకు కృషి చేసిన పిఈటి ఎన్.పెంచలయ్య, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, సిబ్బంది విశాలి, శివ మరియు సిబ్బందికి కళాశాల ప్రిన్సిపాల్ అభినందనలు తెలియజేశారు.

పోషన్ బి-పడాయి బి పై అంగన్వాడీ టీచర్లకు చివరిరోజు శిక్షణ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మండల కేంద్రమైన రాపూరు లోని ఎంపిపి ఎస్ హిందూ పాఠశాల (చింతమా ను) లో ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ సునంద ప్రత్యక్ష పర్యవేక్షణలో సూపర్వైజర్లు రాధిక, ధనలక్ష్మీ ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్త లకు మూడు రోజుల శిక్షణా కార్య క్రమంలో చివరి రోజు శిక్షణా కార్య క్రమాని రాపూరు మండల పరిషత్ అభివృద్ధి అశధికారిణి భవాని ముఖ్య అతిథిగా పాల్గొన్న శిక్షణా కార్యక్రమంలో సిడి పిఓ సునంద మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అం గన్వాడి పాఠశాలల్లో నూతనంగా ప్రవేశపెట్టిన పోషన్ బి- పడాయి బి కార్యక్రమం ద్వారా మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు పోషకాహారం, చదువుపై శ్రద్ధ, తల్లు లకు ఆరోగ్య సూచనలు తదితర అంశాలపై 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు మూడు రోజులపాటు అంగన్వాడి టీచర్లకు శిక్షణ కార్యక్ర మం చివరి రోజైన శనివారం ఆదర్శ శీల, నవచేతన పై ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. నవ చై తన అంటే గర్భం ధరించినప్పటి నుండి బిడ్డ పుట్టిన మూడు సంవ త్సరాల వరకు ప్రేరణ కలిగించడం వలన పిల్లల అభివృద్ధి మంచిగా జరుగుతుంది. అందుకు సంబంధం చిన వీడియోను ప్రదర్శించి అవగా హన కల్పించడం జరిగిందన్నారు. 3-6 సంవత్సరాల పిల్లలకు ఆదర్శ శీల అంగన్వాడి సెంటర్లో ఈసిసిఈ కార్యక్రమాల ద్వారా 6 రకాల అభివృద్ధిలను పెంపొందించటం జరుగుతుందని అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వెయ్యి రోజుల సంరక్షణ, తల్లిపాలు, బిడ్డ పెరుగుదల, సమతుల ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుద్ధ్యం పై ఆహారంలో వైవిధ్యం, స్థూల మరియు సూక్ష్మ కండరాల రుగ్మతలు, రక్తహీనత, తీవ్ర లోప పోషకాలు, దత్తత విషయల మీద అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించ డం జరిగిందన్నారు. గర్భవతులు బా లింతలు తీసుకోవాల్సిన పోషక విలు వలు గురించి వివరించారు. అలాగే నవజాత శిశువుల గురించి, వయసుకు తగ్గ బరువు పిల్లలు పుట్టినప్పుడు నుండి పిల్లల యొక్క ఎదుగుదల గురించి అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని సిడి పిఓ సునంద తెలియ జేసారు. కార్యక్రమంలో మండల పరిషత్ విస్తరణ అధికారి దశరథరామిరెడ్డి, ఇరిగేష ఎఈ సర్దార్, సుమన్ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేకి చంద్రబాబు: మాజీ మంత్రి కాకాణి

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: ముఖ్యమంత్రి చంద్రబాబు పచ్చి రైతువ్యతిరేకి అని వైయస్ఆర్ సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. నెల్లూరు క్యాంప్ కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాడు వ్యవసాయం దండుగ అన్నాడు, నేడు ఏకంగా సాగునీటి కాలువలనే ప్రైవేటుపరం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్ జగన్ హయాంలో విత్తనాల నుంచి ధాన్యం విక్రయం వరకు రైతుకు అండగా నిలిచిన ఆర్బీకేలను చంద్రబాబు కక్షసాధింపులో భాగంగా పూర్తిగా నిర్వీర్యం చేశాడని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో మిర్చి రైతులు రేటు లేక కన్నీరు పెడుతుంటే చంద్రబాబు దళారీలకు కొమ్ముకాస్తున్నాడని ఆక్షేపించారు. కూటమి సర్కార్ అసమర్థత, నిర్లక్ష్యం, రైతు వ్యతిరేక విధానాలు రైతుల పాలిట శాపంగా మారాయి. రాష్ట్రంలో రైతులు పండించిన ఏ పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదు. వైయస్ జగన్ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలిచిన ఆర్బీకే వ్యవస్థను కూటమి ప్రభుత్వం పూర్తిగా ధ్వంసం చేసింది. గత వైయస్సార్‌సీపీ పాలనలో రైతుల కోసం మొత్తం 10,778 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, ఆక్వాఫీడ్, సీడ్, సంపూర్ణ దాణా వంటి సాగు ఉత్పాదకాలన్నీ ఆర్బీకేల ద్వారా నిర్వహించారు. గిట్టుబాటు ధర కల్పించడం, నష్టం జరిగినప్పుడు పరిహారం చెల్లించడంలో ఆర్బీకేలు రోల్ మోడల్‌గా పనిచేశాయి. ఆర్బీకే సేవలను దేశంలో ఉన్న వివిధ రాష్ట్ర బృందాలు పరిశీలించడంతోపాటు ఇథియోపియో, వియత్నాం వంటి దేశాల నుంచి బృందాలు వచ్చి పరిశీలించాయి. వారి దేశాల్లో ఏర్పాటు చేయడానికి చర్యలు ప్రారంభించాయి. జాతీయ అంతర్జాతీయ సంస్థలు ఆర్బీకేలను ప్రశంసించాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులను ఎలా దోచుకోవాలనే ఆలోచన తప్ప, వ్యవసాయ రంగాన్ని గాడిన పెట్టాలన్న చిత్తశుద్ధి కనిపించడం లేదు. రైతు ఏవిధంగా నష్టపోతున్నాడనే విషయంపై ముఖ్యమంత్రి కానీ, వ్యవసాయ శాఖ మంత్రికి కానీ పట్టడం లేదు. సమీక్షలు నిర్వహించి రైతులను ఆదుకునే చర్యలు తీసుకోవడం లేదు. వైయస్ జగన్ తీసుకొచ్చిన ఆర్బీకే విధానం ఉండకూడదు, ఆయన పేరు వినిపించకూడదన్న కుట్రతో రైతు భరోసా కేంద్రాల పేరును రైతు సేవా కేంద్రాలుగా మార్చేసి వదిలేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలును ఏర్పాటు చేశామని కూటమి ప్రభుత్వం గొప్పగా ప్రకటించుకోవడమే తప్ప వాస్తవంగా ఈ కేంద్రాలు రైతులకు అందుబాటులో లేవు. ఎక్కడా గిట్టుబాటు ధరకు కొనుగోళ్ళు జరగడం లేదు. మిర్చి రైతుల పరిస్థితి అరణ్య రోదనగా ఉంది. చంద్రబాబు అంటేనే ప్రైవేటీకరణ. ప్రభుత్వం బాధ్యతతో అందించే ప్రతి సేవను ప్రైవేటుపరం చేయడం ఆయనకు అలవాటు. సాగునీటి కాలువలకు ప్రభుత్వం చేసే కేటాయింపుల నుంచి తప్పుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందా? ప్రైవేటు వ్యక్తుల నిర్వహణలో రైతులపై భారం ఎలా మోపబోతున్నారో కూడా చంద్రబాబు చెప్పాలి. ఇటువంటి రైతు వ్యతిరేక విధానాలకు స్వస్తి చెప్పకపోతే రైతు ఉద్యమాన్ని చంద్రబాబు చవిచూడాల్సి వస్తుంది అని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు.